# మనం మేడ్చల్-రంగారెడ్డి

గురువారం | 20 | నవంబర్ | 2022 | పేజీలు : 4




## రెండో రోజు సాగుతున్న

# ఈడి దాడులు..

**మల్లారెడ్డి అతని ఇద్దరు కోడుకులు ,బంధువల ఇండ్లపై సాగుతున్న దాడులు**

**పెద్ద కోడుకు మహెందర్ రెడ్డి చాతి నొప్పి రావడంతొ ఆస్పత్రిలో చేరిక**

**పరామర్శించిన ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు,రమణ,ఎమ్మెల్యే కెపి వివేకానంద**

కుత్బుల్లాపూర్,నవంబర్23,మనం న్యూస్:రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, అతడి కుటుంబీకులు, బంధువులు, సన్నిహితుల ఇళ్లలో ఐటీ దాడులు రెండో రోజూ కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం ఐదు గంటలనుండి ఐటీ అధికారులు సోదాలు మొలు పెట్టారు. ఈ సోదాలు రెండో ఐన బుధవారం కూడా కొనసాగుతూనే ఉన్నాయి. ఐటి ఆధికారులు సోదాలు చేస్తున్న సమయంలో మల్లారెడ్డి పెద్ద కుమారుడు మహేంద్రరెడ్డి స్వల్ప అస్వస్థతగురయ్యారు. ఛాతిలోనొప్పిరావడంతోఆయనను కుటుంబసభ్యులు వెంటనే సూరారంలోని ఆస్పత్రికి తరలించారు.ఈ విషయం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి తన ఇంటిలో సోదాలు నిర్వహిస్తోన్న అధికారులను నెట్టేసి ఆస్పత్రికి వెళ్లి కుమారుడిని పరామర్శించారు. ఆయన వెంటనే ఐటీ అధికారులు కూడా వెళ్లారు. కుమారుడిని చూసిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ రాజకీయ కుట్రతోనే దాడులకు పాల్పడుతున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు. తన పెద్ద కుమారుడిని ఇబ్బందిపెట్టడం వల్లే ఛాతి నొప్పి వచ్చిందని వాపోయారు. అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సీఆర్పీఎ ఫ్పోలీసులు తన కుమారుడి ఛాతిపైకొట్టారని మల్లారెడ్డితెలిపారు. రాత్రంతా హింసిస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. టీఆర్ఎస్మంత్రిని కాబట్టే తనపై దాడిచేస్తున్నారని ఆరోపించారు.'రాజకీయ కక్షతో బీజేపీ దాడులు చేస్తోంది. దాడుల పేరుతో నా కుమారుడిని ఐటీ అధికారులు కొట్టి, వేధించారు. మేం దొంగ వ్యాపారాలు చేయట్లేదు.. క్యాసినోలు నడిపించడం లేదు.. కావాలనే నాపై ఐటీ దాడులు చేస్తున్నారు. నా కుమారుడిని చూసేందుకు కూడా అధికారులు లోపలికి అనుమతి ఇవ్వడం లేదు. నిన్న తనను కొట్టడంతో.. ఇప్పటికీ భయంతో వణికిపోతున్నాడు అని ఆందోళన ,ఆవేదన వ్యక్తం చేశారు. నేను కష్టపడి సంపాదించాను. సమాజంలో నిజాయితీగా మెలిగాను. ఎన్నో ఏళ్లపాటు కష్టపడితే ఈ స్థాయికి ఎదిగాను. భాజపా దాడులకు భయపడేది లేదు. నా కుమారుడు ఆస్పత్రిలో చేరాడు. ఐటీ అధికారులు దాడులు చేశారేమో అని అనుమానం కలుగుతోంది." – మల్లారెడ్డి, రాష్ట్ర కార్మికశాఖ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీలుఎమ్మెల్యే పరామర్శ: ఆస్పత్రిలో చేరిన మల్లారెడ్డి పెద్దకుమారుడిని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎల్ రమణలు పరామర్శించారు. వారు మాట్లాడుతూ ప్రజలమద్దతుతోగెలిచిననాయకుల్ని ఇలా ఇబ్బంది పెట్టడం సరికాదని, రాజకీయ కక్షతోనే ఇలా చేస్తున్నారని వారు విమర్శించారు. సోదాలు చేసుకోవాలిగాని ఇలా దాడులకు పాల్పడటం ఏమిటని వారు విమర్శించారు. అనంతరం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్ కూడా మంత్రి కుమారుడిని పరామర్శించారు. అనంతరం ఆయన విలేఖరుల తో మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం రాజకీయ కక్షతో ఈడి తో దాడులు చేయిస్తుందని ఆరోపించారు. ఇది మంచి పద్దతి కాదని అన్నారు. ఇప్పుడుచేస్తున్న దాడులకు ప్రతిదాడులు తప్పవని ఆయన హెచ్చరించారు.




## అంకిరెడ్డిపల్లిలో హరితహారం

# అంతా ఆగమాగం



**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం అపహాస్యం పాలవుతుంది. పచ్చదనం పెంచడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తోంది. కానీ పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యంతో కీసర మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ నర్సరీలో హరితహారం మొక్కలన్నీ ఎండిపోయాయి. నర్సరీలోని మొక్కలన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.**


వివరాలు 2లో


---



## గుంతలమయంగా మాడ్గుల, కలకొండ రహదారి


5లో




## మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ సోదాలు ఆపాలి అంటు టీఆరెస్ నేతల ధర్నా


2లో

# ఫతేనగర్ శివాలయంలో కార్తీక మాస వైభవంగా అభిషేకాలు

కూకట్ పల్లి, నవంబర్23,మనం న్యూస్: కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఫతే నగర్ గ్రామంలో అతి పురాతనమైన 400 ల సంవ త్సరాల చారిత్రక శివాలయంలో గత నెల రోజులుగా కార్తీకమాస వైభవ పూర్వక అభిషేకాలు ఘనంగా జరిగాయి. బుధవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అనంతరం శివాలయంలో గత నెల రోజు లుగా అభిషేకం నిర్వహించిన పంతులకు (అప్ప గర్లకు) నూతన వస్త్రములు స్వయంపాకం అందజేశారు. ఈ సందర్భంగా మండల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంఅంటేనే శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసమని అన్నారు. ఆ సదా శివుడిని భక్తితో నిష్ఠతో అర్చిస్తే సర్వ శుభాలు



చేకూరుతాయన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావన కలిగి ఉంటే అరిష్టాలని పటాపంచలవుతాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ శివాలయం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఆర్కే రాజు పటేల్ పాల్గొన్నారు.

## గుడి పునర్నిర్మాణానికి 63 వేల స్టీల్ అందించిన ఎంపీటీసీ



మాద్గుల నవంబర్ 23 మనం న్యూస్ : మండల పరిధిలోని అందుగుల గ్రామంలో ని ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా అందుగుల ఎంపిటిసి భారతి గోపీనాయక్ 63 వేల రూపాయల విలువచేసే స్టీలును అందించడంతోపాటు గుడినిర్మాణానికి అయ్యే సిమెంటును కూడా అందిస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ జయలక్ష్మి రాజు తెలిపారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణానికి చేయూతనందించిన ఎంపీటీసీకి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు

# అంకిరెడ్డిపల్లిలో హరితహారం అంతా ఆగమాగం

కీసర, నవంబర్23,మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం అపహాస్యం పాలవుతుంది. పచ్చదనం పెంచడానికి ప్రభుత్వం కోట్ల రూపా యలను వెచ్చిస్తోంది. కానీ పాలక వర్గం, అధికారుల నిర్లక్ష్యంతో కీసర మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామ నర్సరీలో హరితహారం మొక్క లన్నీ ఎండిపోయాయి. నర్సరీలోని మొక్కలన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.





**నీరుగారిపోతున్న ప్రభుత్వ లక్ష్యం, నిధులన్నీ వృథా..**

హరిత హారం కార్యక్రమంపై ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా మొక్కల వల్ల కలిగే ఉపయోగాల గురించి చెప్పినా ఇటు పాలకవర్గం, అటు అధికారుల పర్యవేక్షణ లోపంతో హరితహారం కార్యక్రమం అపహాస్యంగా మారిపోయింది. అంకిరెడ్డి పల్లి గ్రామ నర్సరీలోని మొక్కల పెంపకంపై నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోగా నిధులన్నీ వృధాగా మారుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి హరిత లక్ష్యం నీరుగారిపోకుండా చూడాలని అంకిరెడ్డిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.



# మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ సోదాలు ఆపాలి అంటు టీఆరెస్ నేతల ధర్నా

కీసర, నవంబర్23,మనం న్యూస్: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చమకూర మల్లారెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం కీసర మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జలాల్పురం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి పై కక్షపూర్వకంగా నోటీసులు ఇవ్వకుండా సిఆర్పిఎఫ్ కేంద్ర బలగాలను మోహరించి మంగళవారం ఉదయం నుంచి ఐటీ సోదాలు జరపడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ ఐటీ అధికారులు సోదాలు చేయడాన్ని నిరసిస్తూ, వెంటనే వారు విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర మండల ఎంపీపీ ఇంద్ర లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ జలాల్పురం సత్తిరెడ్డి, గ్రామ సర్పంచ్ మాధురి వెంకటేష్ , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెంటయ్య, కరీంగూడా గ్రామ సర్పంచ్ కౌకుట్ల గోపాల్ రెడ్డి, అంకిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మోర విమల నాగరాజు ,యాద్గార్పల్లి గ్రామ సర్పంచ్ పుట్ట రాజు , సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు వివిధ గ్రామాల నుండి టీఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన వాక్షిత్ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ ,నవంబర్ 23,మనం న్యూస్ కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం: గాజులరామారం డివిజన్ పరిధిలోని వాక్షిత్ ఎంక్లేవ్ ఫేస్ -2 వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని బుధవారం షాపూర్ నగర్ లోని ఆయన నివాసం వద్ద సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేశారు. సభ్యులంతా సమిష్టిగా ఉండి కాలనీ అభివృద్ధికి తోడ్పడాలని వారికి సూచించారు. కాలనీ లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, మోహన్ రావ్, ప్రధాన



కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శులు గోపి, మారుతి, సభ్యులు సందీప్, దామోదర్, కేశవ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ తాటాకు చప్పులకు భయపడేది లేదు..

**పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**వరంగల్ జాతీయ రహదారి పై రాస్తారోకో,దిష్టి బొమ్మ దగ్ధం**

మేడిపల్లి,నవంబర్23 మనం న్యూస్ : మోడి అసమర్థత పాలనను కప్పి పుచ్చు కొనడానికి ఐటీ దాడులని,వారి తాటాకు చప్పులకు భయపడబోమని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఇంటిపై జరుగుతున్న ఐటి దాడులకు నిరసనగా బుధవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ జాతీయ రహదారిపై మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పార్టీ,నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ మేరకు మేయర్ మాట్లాడుతూ మంత్రి విద్యా సంస్థలు ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యాను అందిస్తున్నరని అన్నారు.కేంద్రం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ,అరాచక పాలన కొనసాగిస్తూ టీఆర్ఎస్ నాయకులనే టార్గెట్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఐటీ



దాడులు చేయిస్తుందని దుయ్యబట్టారు. బీజేపీ పార్టీ నాయకులు అవల ంబిస్తున్న కుటిల రాజకీయాలను తిప్పికొట్టే రోజులు దగ్గరపడ్డయన్నారు. మోడీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని,తెలంగాణలో బీజేపీ ని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ హాయంలోనే దళితవాడ అభివృద్ధి : డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, నవంబర్ 23, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితవాడలో అభివృద్ధి జరిగిందని కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీపీసీసీ సభ్యులు డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. దళిత వాడలో దళిత కాంగ్రెస్ దళిత వాడలో నిద్ర, కార్యక్రమం సందర్భంగా మంగళవారం రాత్రి బాలానగర్ లోని దామోదరం సంజీవయ్య కాలనీలో టీపీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు పత్తికుమార్, కూకట్ పల్లి దళిత కాంగ్రెస్ పార్టీ నాయకులు రాత్రి నిద్ర చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దళిత బంధు అందరికి చెందాలని దళితుల సమస్యలు తెలుసుకోవాలని దళితవాడలోనే రాత్రి నిద్రించడం జరిగిందన్నారు. దేశంలో గాని, రాష్ట్రంలో గాని ఏ దళిత వాడకి వెళ్లిన ఈ రోజుకి కూడా దళిత వాడలో ఉన్న ఇందిరమ్మ గృహాలే నిదర్శనం అన్నారు. భవిష్యత్ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక దళిత వాడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన పక్కా భవనాలు, సామాజిక భవనాలు ఇప్పటికీ అలాగే ఉన్నాయని అన్నారు. నిన్న రాత్రి దళిత వాడలో నిద్రించిన సత్యం శ్రీరంగం వాటిని పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వంలో పీజేఆర్ చేసిన అభివృద్ధిని, పీజేఆర్ హయాంలో వచ్చిన అభివృద్ధి పథకాలని, ఇందిరమ్మ ఇళ్ళని అక్కడ ఉన్న స్థానికులతో వాటిని కలిసి చర్చించి గుర్తు చేసుకోవటం జరిగిందని సత్యం శ్రీరంగం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్, మట్టే ప్రసన్న కుమార్, మేకల రమేష్, ముఖేందర్, మహేందర్, గజానంద్ శేఖర్, హేమంత్, బాల నర్సింహ్, మదారి శ్రీనివాస్, యాదగిరి, భరత్, పెద్ద ఎత్తున స్థానిక దళిత కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చాలాన్‌లు వేసి వేధించొద్దు అంటు ధర్నా

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోగుల సరిత

కీసర, నవంబర్ 23,మనం న్యూస్: ట్రాఫిక్ పోలీసులు చాలాన్ల వేసి వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, దమ్మాయిగూడ కౌన్సిలర్ గోగుల సరిత హెచ్చరించారు. ట్రాఫిక్ చాలన్లను పెంచడానికి నిరసిస్తూ బుధవారం దమ్మాయిగూడ చౌరస్తాలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సరిత మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీసులు యూటర్న్, ట్రిబుల్ రైడింగ్ ల పేరుతో వాహన చోదకులను దోచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే అనేక విధాలుగా వేస్తున్న పోలీసులు చాలాన్లు భారీగా పెంచడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్యుడు బతకలేని పరిస్థితులు ఉంటే చలాన్ల పేరుతో సామాన్య మధ్యతరగతి వారిపై కొరడా ఝులిపించడం సమంజసం కాదన్నారు. ట్రాఫిక్ పోలీసులు వెంటనే చలాన్ల పెంపుదలను ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని



హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముప్పా శ్రీలత, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మెరుగు సునీత, దమ్మాయిగూడ పట్టణ అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, జవహర్ నగర్ పట్టణ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, నాగారం పట్టణ అధ్యక్షురాలు స్వప్న, చింతా విజయ, చంద్రకళ, గాయత్రీ తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును మార్చే సత్తా యువతకే ఉంది

### బిజెపి రాష్ట్ర నాయకులు నాయినేని సూర్యప్రకాష్‌రావు

కూకట్ పల్లి, నవంబర్ 23, (మనం న్యూస్) : దేశ భవిష్యత్తును మార్చే సత్తా యువతకే ఉందని రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు పేర్కొన్నారు. బుధవారం బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్య ప్రకాష్ రావు ని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు , తిరుమల తిరుపతి దేవస్థానం అడ్వైజర్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆయన నివాసం వద్దకు వెళ్లి శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం నాయిని సూర్యప్రకాష్ రావు మాట్లాడుతూ కూకట్ పల్లిలో రాజకీయ చరిత్ర కలిగిన దివంగత నేత వడ్డేపల్లి నర్సింగరావు తనయుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు బిజెపి లోకి రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాజేశ్వరరావు రాకతో కూకట్ పల్లిలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం కానుందని స్పష్టం చేశారు. యువరక్తం బిజెపికి రావడం వల్ల పార్టీ మరింత బలోపేతం



కానుందన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో బిజెపి సీనియర్ నాయకులను కార్యకర్తలను కలుపుకొని పార్టీ పటిష్టత కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అక్కినపల్లి సాయి కుమార్, జిల్లా ఓబీసీ అధికార ప్రతినిధి మహేష్ చారి, బిజెపి నాయకులు అనంత నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

పటాన్ చెరు నవంబర్ 23 మనం న్యూస్ :- గుమ్మడిదల గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన నల్ల కిష్టా గౌడ్ కుటుంబానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. స్థానిక టీఆర్ఎస్ నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న జీఎంఆర్.. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే తన సోదరుడు గూడెం మధు సూదన్ రెడ్డి ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ మొగులయ్య, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, నక్క వెంకటేశం గౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్, పాపిరెడ్డి, వార్డు సెంబర్లు అనసూయ భాస్కర్, గుమ్మడిదల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాసరి ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి రామ్‌రెడ్డికి పాటకు జేజేలు పురస్కారం

జగద్గిరిగుట్ట, నవంబర్ 23, (మనం న్యూస్) : కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ రంగారెడ్డినగర్కు చెందిన మానస టూల్ టెక్ అధినేత, ఆత్మీయ భారతి సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు, జీవన సాఫల్య పురస్కార గ్రహీత వాకిటి రామ్ రెడ్డికి పాటకు జేజేలు పురస్కారం లభించింది. ఈ నెల 20 నుంచి 22 వ తేది వరకు నగరంలోని సుందరయ్య విజ్ఞాన



కేంద్రం లో తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో నిర్వహించిన లిటరరీ ఫెస్ట పాటకు జేజేలు కార్యక్రమంలో ప్రముఖ కవి ,మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహ్మా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆదిమానవ కాలం నుండి పాటకు మూలాలు ఉన్నాయన్నారు. మానవులు సందర్భానుసారముగా రాగం తీస్తుంటారని తెలంగాణ తొలి మలి దశ పోరాటానికి పాటనే ప్రాణమై నిలిచిందని పేర్కొంటు ,పల్లెటూరి పిల్లగాడా పశు లగాసే మొనగాడా అంటు పాటపాడి ఉత్తేజం నింపారు. వాకిటి రామ్ రెడ్డి పాడిన పాటకు జేజేలంటు పాడుదాం అందరం పాటకు అభినందిస్తూ ఆయనకు మెమెంటో, సర్టిఫికెట్ ను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భం గా వాకిటి రామ్రెడ్డి మాట్లాడుతూ మరిన్నీ జనచైతన్య పాటలు వ్రాసి మరింత పేరు తెచ్చుకుంటానన్నారు. సన్మానించిన సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు జనార్ధన్ , ఆనందచారీలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆత్మీయ భారతి కార్యవర్గం ,బంధుమిత్రులు ,సాహితీ వేత్తలు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కొట్ల వెంకటేశ్వర్ రెడ్డి ,తంగిరాల ,దేవేందర్ ,బుర్గుగోపి ,కవులు పాల్గొన్నారు .



## పేదలకు ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవడం సరికాదు

### తెలంగాణ భూరక్షణ సమితి అధ్యక్షుడు మైసయ్య

మేడిపల్లి 23 నవంబర్ మనం న్యూస్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ భూరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్గ మైసయ్య ,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య తెలంగాణ భూ రక్షణ సమితి గోడ పత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భూమి కొందరి వద్దనే కేంద్రీకృతమై ఉందని భూమి నిరుపేదలందరికీ చెందాలని అందుకు ప్రభుత్వం తక్షణమే భూ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26 తేదీన ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికి మేధావులందరూ హాజరై వారి విలువైన సూచనలు అభిప్రాయాలు తెలపాలని కోరారు. దళిత సంఘ నాయకులు రాపోలు శంకరయ్య,చీరాల జంగయ్య, మీసాల భాస్కర్, రాపోలు శ్రీరాములు, మైస గళ్ళ రాజు ,రాపోలు వెంకటయ్య, కామగళ్ల బాబు, కామగళ్ల వెంకటేష్, రామగల చంటి, నత్తి లచ్చయ్య ,బోడ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హైదర్ నగర్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నాం

**కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు**

శేరిలింగంపల్లి, నవంబర్ 22 (మనం న్యూస్) : హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు.బుధవారం డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో జలమండలి అధికారులతో కలసి సీవరేజ్ లైన్ బక్కెట్ క్లీనింగ్ పనులను ఆయన పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జలవాయు విహార్ కాలనీ వాసులు వర్షాలు పడుతున్నప్పుడు కాలనీ లో వర్షపు నీరు , డ్రైనేజ్ నీరు కలిసి కాలనీ లో ప్రవహించడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , అధికారులతో చర్చించి బక్కెట్ క్లీనింగ్ ను జలమండలి ద్వారా ఏర్పాటు చేయించి, పనులను మొదలు పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ ప్రశాంతి, సూపర్ వైజర్ నరేంద్ర, కాలనీ వాసులు సుబ్బయ్య, తేజొరాం, వెంకట్ పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయి బాబా జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి, నవంబర్ 22, (మనం న్యూస్) : మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో గల భగవాన్ శ్రీ సత్య సాయి మందిర ప్రాంగణం లో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 97 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలతో పాటు మహా నారాయణ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ట్రస్ట్ సభ్యులు , మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, తెరాస నాయకులు చంద్రశేఖర్ ప్రసాద్,మాధవరం గోపాల్ రావు ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన



కడ్తాల్, నవంబర్ 23 ( మనం న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియంత పాలనను ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ గురువారం కడ్తాల్ మండల కేంద్రంలోని మిల్క్ చిల్లింగ్ సెంటర్ అవరణలో కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించే ధర్నా, నిరసనకు కాంగ్రెస్ శ్రేణులు, రైతులు పెద్దసంఖ్యలో తరలిరా వాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్ ముది రాజ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ధరణి పోర్టల్, రైతుల రుణమాఫీ, రైతు బీమా,రైతు బంధు,పోడు భూమల సమస్యలపై మరియు దళిత బంధు,పింఛన్, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్, ఉద్యోగాల నియామకాలు, డబుల్ బెడ్ రూమ్, కేజీ టు పీజీ విద్యా,100 పడకల ఆసుపత్రులు, మరియు గత ఎన్నికలలో ఇచ్చిన దొంగ హామీలపై పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అదేశాల మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# ఆసుపత్రిలో అసభ్యం

- కిందిస్థాయి మహిళా సిబ్బందిని వేదించిన రవికుమార్
- పత్రికలలో వార్తలు రావద్దని అష్టకష్టాలు పడ్డ డాక్టర్ ప్రజ్ఞ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మేడ్చల్ పోలీసులు



మేడ్చల్, నవంబర్ 23, మనం న్యూస్ : ఆసుపత్రిలో విధులు నిర్వ హిస్తున్న ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన యజమానిపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని ప్రజ్ఞ మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రజ్ఞ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఆమె భర్త రవికుమార్ మేనేజ్మెంట్ వ్యవహారాలు చూసుకుంటున్నాడు. ఆసుపత్రిలో ఆస్పత్రి వ్యవహారాల బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళ (35)తో రవికుమార్ గత కొంతకాలంగా అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, భార్య లేని సమయంలో ఇంటికి రమ్మన్నాడని, ఫోన్లో కూడా అసభ్యంగా చాటింగ్లు చేస్తున్నాడని, ఫోన్ మెసేజ్ల ఆధారాలతో బాధిత మహిళ ఫిర్యాదు చేసింది ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.






# గుంతల మయంగా మాడ్గుల, కలకొండ రహదారి

**ఇబ్బందులకు గురవుతున్న వాహనచోదకులు, ప్రజలు**



మాడ్గుల నవంబర్ 23 మనం న్యూస్ : మాడుగుల మండల కేంద్రం నుండి కలకొండ గ్రామం వరకు ఉన్న బీటీ రోడ్డు గుంతల మయంగా మారి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఇరు గ్రామాల ప్రజలు , వాహన చోదకులు ఆరోపిస్తున్నారు . మండల కేంద్రమైన మాడుగుల నుండి కలకొండ వరకు ఉన్న ఏడు కిలోమీటర్ల ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బీటి కొట్టుకుపోయి గుంతల మయంగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా రాత్రి వేళలో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు . వివిధ పనుల నిమిత్తం కలకొండ నుండి నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి వేసి తమ ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

**బీటీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి...**



మాడుగుల మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం కలకొండ గ్రామం నుండి ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఈ ప్రధాన రహదారిపై రాకపోకలు సాగిస్తుంటారని ఇటీవల కురిసిన వర్షాలకు బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు కలకొండ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి తెలిపారు . సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించి తమ ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు .

**– కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి**



## అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలి

**కూకట్ పల్లి జోనల్ కమిషనర్ వి.మమత**

కూకట్ పల్లి, నవంబర్ 23, (మనం న్యూస్) : అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ వి.మమత సంబంధిత అధికారులకు ఆదేశించారు. జంక్షన్ల పురోగతి, అభివృద్ధి పనులపై బుధవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. మిగిలి ఉన్న రోడ్లు, మ్యాన్హోల్స్, సెంట్రల్ మీడియన్ల అభివృద్ధి, తోటల పెంపకం తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ, ఈఈలు, డీడీ (యుబిడి), సీఆర్ఎంపి (మేఘా ఇంజనీరింగ్ ) ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ

కుత్బుల్లాపూర్, నవంబర్ 23 , (మనం న్యూస్) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు స్వామి, కార్పొరేటర్ ఆగం రాజు ఆధ్వర్యంలో బుధవారం శ్రీఅయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ మహాపడి పూజకు మేడ్చల్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , నిజాంపేట మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిలు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేసిన కాలే యాదయ్య



శంకర్ పల్లి నవంబర్ 23( మనం న్యూస్) శంకర్పల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శంకర్ పల్లి మండలం వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు 5,82,500/- (ఐదు లక్షల యేనబై రెండు వేలా ఐదు వందల రూపాయల ) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల మరియు 37మంది లబ్ధిదారులకు 37,04,292/- (ముప్పై ఏడు లక్షల నాలుగు వేలా రెండు వందల తొంబై రెండు రూపాయల) కల్యాణలక్ష్మి చెక్కులను పంపిని చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు పేదింటి మహిళలకు కొండంత అండఅని తెలియచేసారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లికి భారం కాకూడదు అనే సీఎం కెసిఆర్ గారు కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ పథకలు ప్రవేశపెట్టారు అని తెలిప్యారు.కళ్యాణలక్ష్మి మరియు షాదీముబారక్ పథకాలు పేదింటి మహిళలకు కొండంత అండ అని అన్ని వర్గాల సంక్షేమమే మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ పథకం నిలిచిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా ఇస్తున్న ప్రతీ పథకం వెనక ఓ మానవీయకోణం దాగి ఉంటుందని ఆయన తెలిపారు.అన్ని వర్గాల ప్రజల ముఖంలో ఆనందం చూడాలన్నదే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని మరియు గత ప్రభుత్వాలు ఏనాడు పేదింటి ఆడబిడ్డల వివాహానికి సహాయం చేయలేదు అని, మహిళా సాధికారత మహిళల సంక్షేమ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు.మన తెలంగాణ రాష్ట్ర సర్కారుకు ఎల్లప్పుడూ ప్రజల అందరి దీవెనలు కావాలి అని మరియు అందరు అండగా ఉండాలి అని ఆయన కోరారు.పేదల సంతోషమే ముఖ్యమంత్రి లక్ష్యం..అందరూ ఆత్మాభిమానంతో బ్రతకాలిఅని వారి ఆకాంక్ష ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్టం తన కుటుంబం అన్న కోణంలో ఆలోచన చేస్తారు అందులో భాగంగానే 1) కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ 2) కేసీఆర్ కిట్ 3) రైతు బంధు, రైతు భీమా 4) దళిత బంధు మరియు ఇంకా ఎన్నో పథకాలు తీసుకువచ్చారు అని తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు గౌరవంగా ఉండాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి జెడ్పిటిసి గోవిందమ్మ గోపాల్ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ ప్రియాంక శంకర్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి కౌన్సిలర్ అశోక్ ఆర్ ఐ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా ప్రశాంత్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి, నవంబర్ 23, (మనం న్యూస్) : టెక్ మహీంద్రా సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధి ప్రశాంత్ జన్మదినం ను పురస్కరించుకుని బుధవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద సేవ సంఘం వృద్ధాశ్రమం లో రూ.5,000 ల ఆర్థిక సహాయం తో పాటు నిర్వహించిన అన్నదానం కార్యక్రమం ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్న ప్రసాదాలు వడ్డించి నిర్వాహకులకు చెక్కు ను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ తనకు తోచిన విధంగా సహాయం చేయడం ,వృద్ధులకు, అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. వృద్ధుల మధ్య జన్మదినం నిర్వహించుకుని ఎంతో మందికి ఆదర్శ ప్రాయులుగా నిలిచారని కొనియాడారు .ఈ



కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, తెరాస నాయకులు యండి. ఇబ్రహీం, టెక్ మహీంద్రా సంస్థ ప్రతినిధులు ప్రశాంత్, శ్రీధర్ ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తెలుసుకోవడమే శుభోదయ కార్యక్రమం : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్ పల్లి నవంబర్ 23( మనం న్యూస్)శంకర్పల్లి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుభోదయం కార్యక్రమంలో లో భాగంగా పర్యటించారు.ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ శుభోదయం కార్యక్రమానికి చేవెళ్ల నియోజక వర్గంలో విశేష స్పందన వస్తుందని నిత్యం ప్రజలలో ఉండడం సమస్యలు తీర్చడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రవేశ పెట్టిన పతాకాలు రైతు బంధు, రైతు బీమా ,కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ,మిషన్ భగీరథ మరెన్నో ప్రజా సంక్షేమ పథకాల ద్వారా రైతులకు, గ్రామాలకు పెద్దపీట వేశారు చేవెళ్ల నియోజకవర్గ గ్రామాలలో శుభోదయం కార్యక్రమం ద్వారా ప్రజలలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలకు చేవెళ్ల నియోజక వర్గ ప్రజల నుండి విశేష స్పందన రావడం నాకెంతో తృప్తినిచ్చింది ప్రతీ రోజు ఉదయం చేవెళ్ల నియోజకవర్గంలోని రోజు ఒక గ్రామం పర్యటిస్త ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా నాకు చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరపల్లి తెరాస నాయకులు, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జెడ్పిటిసీ గోవిందమ్మ, కొత్తపల్లి సర్పంచి, ఎంపిటిసి శోభారాణి సుధాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ కావలి గోపాల్, మున్సిపల్ ప్రెసిడెంట్ వాసుదేవ్ కన్నా ,రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు మిర్జాగూడ సర్పంచ్ రవీందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్, చేవెళ్ల టిఆర్ఎస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, చేవెళ్ల టిఆర్ఎస్ నాయకులు, వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ,నవంబర్ 23,(మనం న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని అన్న పూర్ణ ఎనక్లేవ్ లో రూ. 30 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం , అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. చందానగర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ అన్న పూర్ణ ఎనక్లేవ్ కాలనీ లో సీసీ రోడ్ల ను వేసుకోవడం చాల సంతోషకరమన్నారు. చందానగర్ డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి , కాలనీ వాసులు పాల్గొన్నారు.



# హిందు స్మశానవాటిక సుందరికరణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### ఆల్విన్కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

శేరిలింగంపల్లి, నవంబర్ 23 , (మనం న్యూస్) : హిందు స్మశానవాటిక సుందరికరణ పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఆల్విన్కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంట్రాక్టర్ కు , సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో గల హిందు స్మశానవాటికలో జరుగుతున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్ , ముఖద్వారం గేట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఎఈ సుభాష్, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, మౌలానా, అర్వరవి, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మ తల్లి దేవాలయానికి విరాళం

### రూ. 1.70 లక్షలు అందజేసిన ఎంపీపీ

పటాన్ చెరు నవంబర్ 23 మనం న్యూస్ :- సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, జంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి కాంగ్రెస్ పార్టీ తరపున జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ విరాళం అందజేశారు. గుడి నిర్మాణానికి కావాల్సిన గ్రానైట్ పనుల నిమిత్తం రూ. 1.70 లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు సోలక్పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, కొడకంచి మాజీ ఎంపీటీసీ వడ్డె కృష్ణ, జంగంపేట సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.